సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 264 పేజీలు: 8 గురువారం 6 -2-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# కార్యకర్తల కోసం.. ఎలా పని చేస్తానో చూపిస్తా



**ప్రజలే నా బలం.. పార్టీ క్యాడర్ నా బలగం**

**పార్టీ నేతలతో సమావేశంలో వైఎస్ జగన్ భరోసా**

- మంచి చేసినవారు.. చెడు చేసినవారు.. ఇద్దరినీ గుర్తు పెట్టుకోండి
- రెట్టించిన ఉత్సాహంతో పని చేద్దాం..
- అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు
- ఆయన ఇచ్చిన హామీలను అమలు చేయడం సాధ్యం కాదని అప్పుడే చెప్పా
- బాబు నైజం ఇప్పటికే ప్రజలకు అర్థమైంది
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించడం తథ్యం

అమరావతి: "మన ప్రభుత్వ పాలనతో చంద్రబాబు సర్కార్ పరిపాలనను ప్రజలు పోల్చి చూస్తున్నారు.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు తుంగలో తొక్కారు.. వ్యవస్థలన్నింటినీ పూర్తిగా నిర్వీర్యం చేశారు.. మన ప్రభుత్వంలో ప్రతిదీ పకడ్బందీగా జరిగింది. మరి చంద్రబాబు అదే ఇప్పుడు

2లో



# ప్రశాంతంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- 60.44 శాతం పోలింగ్ నమోదు
- సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు
- క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు
- ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సహా పలువురు ప్రముఖులు
- 8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి
- మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి

2లో

# అయ్యో ఎంత నిర్లక్ష్యం!!



లోపల సమావేశం బయట కాలక్షేపం.!!!

ఇది సచివాలయ సిబ్బంది తీరు

2లో



# రేపు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ సమావేశం !

# ఢిల్లీలో కమల వికాసం

- 27 ఏళ్ల తర్వాత అధికారం
- ఆప్ హ్యాట్రిక్ కలలు కల్లలే
- ఎగ్జిట్ పోల్స్ జోస్యం



2లో



# ఎకరంలోపు రైతులకు 'తొలి' భరోసా

**17.03 లక్షల రైతుల ఖాతాల్లో రూ.533 కోట్లకు పైగా జమ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్: రైతు భరోసా పథకం అమల్లో భాగంగా తొలుత ఎకరం విస్తీర్ణం వరకున్న సాగు భూములకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేసింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 17.03 లక్షల రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.533 కోట్లకు పైగా నిధులు జమ చేసింది. గత నెల 26న రైతు భరోసా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని 27వ తేదీన 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రూ.593 కోట్లు జమ చేశారు. దీంతో ఇప్పటివరకు దాదాపుగా 21.45 లక్షల మంది రైతులకు రూ.1,126.54 కోట్ల మొత్తాన్ని రైతుభరోసా కింద అందజేసినట్లయింది.

# త్వరలోనే రూ 8 కోట్ల రూపాయలతో బూదిలి వంతెన నిర్మాణం చెప్పడతాం



2లో

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రూ.కోటీ 14 లక్షలతో నిర్మించిన మేరెడ్డిపల్లిలో బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి
- ఇచ్చిన హామీని నెరవేర్చా...
- మేరెడ్డిపల్లికి రోడ్డునిర్మించా
- గోరంట్లలో రూ.6 కోట్లతో
- సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో
- రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం మంత్రి సవిత

గోరంట్ల:-శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పరిధిలోని,మేరెడ్డిపల్లిలో కోటీ 14 లక్షల రూపాయలతో నిర్మించిన, సీసీ రోడ్డును బుధవారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో, మంత్రి సవిత మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీస్సులతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూ సీఎం పవన్ నేతృత్వంలో రాష్ట్రమంతటా,అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. గోరంట్ల మండలంలో రూ.6 కోట్ల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు.

# ఎల్బీనగర్‌లో దారుణం..

- సెల్లార్ కూలిన ఘటనలో ముగ్గురు దుర్మరణం
- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు.. స్థల యజమానులు,
- బిల్డర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం
- సెల్లార్ తవ్వకం సరిగ్గా చేపట్టకపోవడం వల్లే దుర్ఘటన
- బిల్డర్, స్థల యజమానులపై పోలీసులకు
- ఫిర్యాదు చేసిన బల్దియా అధికారులు



మన్సూరాబాద్: బహుళ అంతస్తుల నిర్మాణం కోసం తవ్విన డబుల్ సెల్లార్ మట్టిదిబ్బలు కూలిన సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.



# మహిళలకు మళ్లీ వడ్డీ లేని రుణాలు వస్తాయి

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**25వ డివిజన్‌లో వైకాపా నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు**

**రాజమహేంద్రవరం : ఫిబ్రవరి 5 వజ్ర భారత్ (ఎండి నజీర్ అహ్మద్):** కూటమి అధికారంలోకి వచ్చిన వేలా విశేషం మహిళలకు మళ్లీ వడ్డీలేని రుణాలు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 25వ డివిజన్‌లో సుమారు 250 మంది మహిళలు వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఛాంబర్ అధ్యక్షులు తవ్వా రాజా, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి తదితరులు వారందరికీ పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం మొదల్కైందన్నారు. గత పాలకులు మహిళల ఆర్థికాభివృద్ధికి తూట్లు పొడిచారన్నారు. 2019 ఎన్నికల్లో తన సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీకి 1200 మెజార్టీ ఇచ్చారని, 2024లో ఎన్నికల్లో తనకు అత్యధికంగా 2700 మెజార్టీకి ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్లు తాము ప్రతిపక్షంలో ఉన్నా కానీ 25వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, అయితే గత పాలకుల వల్ల కొన్ని పనులు సక్రమంగా చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రతినిధులమని చెప్పుకునే కొందరు తమకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా వైకాపా ప్రభుత్వం శిథిల స్థితికి చేర్చిందని మండిపడ్డారు. చట్టబద్ధత లేని దొంగ పట్టాలు ఇచ్చారని, ఉన్న పెన్షన్లు పీకేశారని గత ఐదేళ్లు డ్వాక్రా గ్రూపులకు స్త్రీ నిధి నుంచి ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులను వృద్ధి చేస్తుందన్నారు. అతి త్వరలో స్త్రీ నిధి నుంచి లక్షలాది రూపాయలు డ్వాక్రా గ్రూపులకు వస్తాయన్నారు. మగవారికి కూడా పొదుపు సంఘం ద్వారా రుణాలు వస్తాయన్నారు. రానున్న రోజులన్నీ మంచి రోజులేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కమిటీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో దారుణం..

. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధి చంద్రపురికాలనీలోని గ్రాండ్ సితార హోటల్ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు పక్కన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్‌కు చెందిన కుసుమ రమేశ్, కుసుమ విజయతో పాటు బిల్డర్ సిద్దం సాయినాథ్ అనే వ్యక్తులు చంద్రపురికాలనీలోని సర్వే నం. 59, ప్లాట్ నం. 36, 37 పార్ట్ అండ్ 37లోని 1335.26 స్కైర్ మీటర్లలో ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం కోసం జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ నుంచి అనుమతులు పొందారు.%డబుల్ సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో నాలుగు అంతస్తులు వేసుకునేందుకు 23 డిసెంబర్ 2024లో అనుమతులు లభించాయి. సదరు భూమిలో డబుల్ సెల్లార్ తవ్వారు. పిల్లర్ల నిర్మాణాల కోసం బేస్ వేసే పనిని ఇటీవల చేపట్టారు. పిల్లర్లలో కాంక్రీట్‌ను నింపే పని కోసం కొందరు కూలీలు బుధవారం ఉదయం చంద్రపురికాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భవనం సెల్లార్ వద్దకు చేరుకున్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం, మల్లుపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల వీరయ్య (50), ఆలకుంట్ల రాము (20), ముద్దంగుల శ్రీనివాస్ (19) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ఆరేండ్లుగా పెద్ద అంబర్‌పేటలో నివాసముంటూ కూలీ పని చేస్తున్నారు.ఆలకుంట్ల వీరయ్య, రాము తండ్రి కొడుకులు కాగా.. శ్రీనివాస్, వీరయ్య చెల్లెలి కొడుకు. రెండు సంవత్సరాల కిందట సోదరి మృతి చెందడంతో శ్రీనివాస్‌తో పాటు అతడి సోదరుడైన శ్రీరామ్‌ను వీరయ్య తన వద్దే ఉంచుకున్నారు. శ్రీనివాస్‌ను తనతో పనికి తీసుకెళ్తుండగా.. శ్రీరామ్ చదువుకుంటున్నాడు. వీరయ్య, రాము, శ్రీనివాస్‌తో పాటు నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం, గ్రామానికి చెందిన భిక్షపతి (33) మరో ఇద్దరు వ్యక్తులు బుధవారం ఉదయం 9 గంటలకు పని కోసం చంద్రపురికాలనీలో సెల్లార్ వద్దకు చేరుకొని పిల్లర్లలో కాంక్రీట్‌ను నింపే పనిలో నిమగ్నమయ్యారు.సుమారు 10 గంటల సమయంలో ఒక్క ఉదుటున సెల్లార్ పై భాగంలోని మట్టి దిబ్బలు కూలి వీరయ్య, రాము, శ్రీనివాస్, భిక్షపతిపై పడ్డాయి. మట్టి దిబ్బల కింద నలుగురు కూరుకుపోయారు. సెల్లార్‌లో కొద్ది దూరంలో వేరే పనిలో నిమగ్నమై ఉన్న ఇద్దరు కూలీలు బయటకు పరుగెత్తుకొచ్చారు. విషయాన్ని గ్రహించిన సూపర్‌వైజర్ ఎల్బీనగర్ ట సమాచారం ఇచ్చారు. పోలీసులతో పాటు డీఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడి చేరుకొని మట్టి దిబ్బలను తొలగించారు.

# ప్రశాంతంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ: ఢిల్లీ శాసనసభ ఎన్నికలు ప్ర శాంతంగా ముగిశాయి. బుధవారం ఉద యం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల ఎదుట ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. మొత్తం 70 నియోజకవర్గాలకు గాను 13,766 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. రాష్ట్రపతి ద్రౌప దీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, సుప్రీంకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, కేంద్ర మంత్రులు ఎస్. జైశంకర్, హ ర్దీప్‌సింగ్ పురి, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తదితరులు

# త్వరలోనే రూ 8 కోట్ల రూపాయలతో బూదిలి వంతెన నిర్మాణం చెప్పడతాం

(మొదటి పేజీ తరువాయి)

మినీ గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని, ఎన్డీయే ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేశామన్నారు. నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలోనే 8 కోట్లరూపాయలతో బూదిలి వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు.

**అభివృద్ధిపై చర్చకు సిద్ధం**

జగన్ అయిదేళ్ల పాలనలో, సీఎం చంద్రబాబునాయుడు ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధిపై, చర్చకు తాను సిద్ధమని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగానైనా, నియోజక వర్గస్థాయిలోనైనా అభివృద్ధిపై చర్చకు, తాను రెడీగా ఉన్నానన్నారు. రాజకీయ స్వలాభంతో కొన్ని వలస పక్షులు వస్తూ,పోతుంటాయని, ఈ విషయం తెలిసే నియోజక వర్గ ప్రజలు, తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారని తెలిపారు. జగన్ అసమర్థ పాలనను చూసే ప్రజలు వైసీపీకి, 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. గత అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి ఏనాడూ మీడియా ముందుకు రాని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తాళలేక,జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. జగన్ అసమర్థతను చూసి వైసీపీకి చెందిన, కీలక నేతలంతా ఆ పార్టీ నుంచి బయటకొస్తున్నారని, ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం తెలిపారు. కొందరు నేతలు వేరే పార్టీలోకి చేరితే, ఇంకొందరు రాజకీయ సన్యాసం తీసుకుంటున్నారని తెలిపారు.




**ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మించి మీ గ్రామానికి వచ్చా...**

అంతకు ముందు మేరెడ్డిపల్లిలో రూ.కోటీ 14 లక్షలతో నిర్మించిన, బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాటాడుతూ,గత ఎన్నికల ప్రచార సమయంలో మేరెడ్డిపల్లికి వచ్చినప్పుడు, గ్రామస్తులు రోడ్డు వేయాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, బీటీ రోడ్డు నిర్మించి గ్రామానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలకు త్వరలోనే పరిష్కారాలు చూపుతానని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గోరంట్ల మండల కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో ఎంత నిర్లక్ష్యం!!

చీడికాడ అస్త్రం ప్రతినిధి : చీడికాడ మండల కేంద్రంలో ని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం సచివాలయ సిబ్బందికి పెన్షన్ల పంపిణీ పై అనకాపల్లి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాలను నిర్దిష్టమైన విశేషాలను సిబ్బందికి వివరిస్తుండగా కొంతమంది సిబ్బంది మాకు ఏమిటి ఈ తలనొప్పి అన్న విధంగా కార్యాలయం బయటకు వచ్చి కాలక్షేపంలో పడిన సంఘటన బుధవారం సాయంత్రం మూడు 37 నిమిషాలకు విలేకరుల కంటపడింది. కార్యాలయానికి వెళ్లిన విలేకరులకు లోపల సమావేశం జరుగుతున్న విషయం వినిపిస్తుండగా బయటకు వచ్చి సచివాలయ మహిళా ఉద్యోగి ఓ ఇరువురు వీఆర్వోలు కాలక్షేపంలో పడ్డ సంఘటన పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఓ జిల్లా కలెక్టర్ బాధ్యతగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుండగా వీరు బయటకు వచ్చి కాలక్షేపం చేయడం చూస్తుంటే ఎంత బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది. ఇటీవల జిల్లా కలెక్టర్ సమావేశానికి ఓ ఎంపీడీవో మద్యం సేవించి హాజరవ్వడం జిల్లా కలెక్టర్ కు సరైన సమాధానం చెప్పకపోవడంతో అప్పటికప్పుడు ఎంపీడీవోకు పరీక్షలు చేయించి సస్పెండ్ చేసిన సంఘటన మరవకముందే అనకాపల్లి జిల్లా చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా బయటకు వచ్చి మంచినీరు తాగుతూ కాలక్షేపం చేయడం గమనార్హం. వీరిపై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. కలాంగ ఫంక్షన్ లపై దృష్టి సారించాలి

మండలంలో వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ లో బాధ్యతగా ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. బుధవారం వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశానికి చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలో ఉన్న సచివాలయ సిబ్బంది అందరూ నేరుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో వికలాంగులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని ప్రతి ఒక్కరూ తమ ధ్రువీకరణ పత్రాలు వెరిఫికేషన్కు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఐ వి ఆర్ ఎస్ పరిశీలనలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా చూడాలన్నారు. ఎవరైనా వెరిఫికేషన్కు హాజరు కాకపోయినా వారికి పెన్షన్ రాకపోయినా బాధ్యులు మీరే అవుతారని కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రతి ఒక్కరు వెరిఫికేషన్కు హాజరయ్యేలా చూడాలని సూచించారు.

# రేపు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ సమావేశం !

తెలంగాణలో కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) సమావేశం రేపు ఉదయం 11 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో రేవంత్ కీలక చర్చలు జరపనున్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. పల్లె, పట్టణ స్థాయిలో కాంగ్రెస్ బలపడేందుకు తీసుకోవాల్సిన చర్యలను రేవంత్ వెల్లడించనున్నారు. పార్టీ గెలుపుకు అవసరమైన చర్యలను అమలు చేయడం కోసం ఎమ్మెల్యేలకు ప్రత్యేక సూచనలు అందించనున్నారు.ఇక రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ నిర్ణయాలు, పాలనా వ్యూహాలపై ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ హాజరుకానున్నారు. సమావేశం అనంతరం సీఎల్పీ నేతలు మీడియా ద్వారా కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీలో కమల వికాసం

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీపై 27 ఏళ్ల అనంతరం కాషాయ జెండా ఎగరనుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కల నెరవేరబోదని పేర్కొన్నాయి. బుధవారం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కాంగ్రెస్ ఈసారి కూడా సున్నా చుడుతుందని స్పష్టం చేశాయి. బీజేపీ, ఆప్ మధ్య హోరాహోరీ నెలకొందని రెండు ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. అయితే మొగ్గు మాత్రం బీజేపీవైపేనని తెలిపాయి. ఆప్ గెలుస్తుందని మరో రెండు చెప్పుకొచ్చాయి. బీజేపీకి 51 నుంచి 60 దాకా రావచ్చని, ఆప్ 10 నుంచి 19కి పరిమితమవుతుందని పీపుల్స్ పల్స్ పేర్కొంది. కాంగ్రెస్ సున్నా చుడుతుందని చెప్పింది. బీజేపీకి 40%-%44, ఆప్‌కు 25%-%29, కాంగ్రెస్‌కు 2 సీట్లొస్తాయని పీపుల్స్ ఇన్‌సైట్ చెప్పింది. %2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు బోల్తా కొట్టిన నేపథ్యంలో ఈసారి ఏం జరగనుందన్నది ఆసక్తికరంగా మారింది. అందరి కళ్లూ 8వ తేదీన వెలువడబోయే ఫలితాలపైనే ఉన్నాయి. ఢిల్లీ అసెంబ్లీలో 70 స్థానాలున్నాయి. విజయానికి 36 సీట్లు కావాలి. ప్రస్తుత అసెంబ్లీలో ఆప్‌కు ఏకంగా 62 సీట్లున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ఆప్ తోసిపుచ్చగా బీజేపీ నేతలు విజయంపై ధీమా వెలిబుచ్చారు. ఢిల్లీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆప్ ఘనవిజయం సాధించింది.

# కార్యకర్తల కోసం.. ఎలా పని చేస్తానో చూపిస్తా

ఎందుకు చేయలేకపోతున్నారనే చర్చ ప్రతి ఇంట్లోనూ జరుగుతోంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీ(%హా=జూ%) అఖండ విజయం సాధించడం తథ్యం.. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టడం ఖాయం. రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు పరిపాలిస్తాం" అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(%హా జీుస్త్రుఅ వీశీష్ట్ఞుఅ =వఎఎఎ%)స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విజయవాడ నగర పాలక సంస్థ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించి పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. 'ఒక్కటే గుర్తు పెట్టుకోండి.. ఈసారి జగనన్న 2.0 కొంచెం వేరుగా ఉంటుంది' అని వ్యాఖ్యానించారు. సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో కష్టాలు వస్తాయి. కానీ ఆ కష్టాల్లో ఉన్నప్పుడు మనం వాటిని ఎలా ఎదుర్కొంటాం అన్నదే నాయకుల్ని చేస్తుంది. కష్టం వచ్చినా మన వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు. ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే ప్రజల్లో చులకన అవుతాం. కష్టాలు ఎల్లకాలం ఉండవు. ఎవరికి.. ఏ కష్టం వచ్చినా నా కథ గుర్తు తెచ్చుకోండి. నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. నామీద కేసులు వేసింది కూడా కాంగ్రెస్, టీడీపీ నాయకులే. కేవలం రాజకీయంగా ఎదుగుతున్నానన్న కారణంతో దొంగ కేసులు బనాయించి 16 నెలలు జైల్లో పెట్టారు. కానీ ఏం జరిగింది? బయుటకు వచ్చి ప్రజల అండతో ముఖ్యమంత్రినయ్యా. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోండి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. జైల్లో పెడతారు. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేద్దాం. మీకు మంచి చేసిన వారిని, చెడు చేసిన వారినీ ఇద్దరినీ గుర్తు పెట్టుకోండి. విజయవాడ కార్పొరేషన్‌లో 64 స్థానాలు ఉంటే అప్పట్లో మనం 49 గెలిచాం. టీడీపీకి వచ్చిన స్థానాలు కేవలం 14. కమ్యూనిస్టులు ఒక్క సీటు గెలిచారు. వాళ్లకు కేవలం 14 స్థానాలున్నా ఎన్నికలు అయిపోయిన తర్వాత రకరకాల ప్రలోభాలకు గురి చేసి, భయపెట్టి 13 మందిని తీసుకున్నారు. అయినా ఇంకా 36 మంది నిటారుగా నిలబడ్డారని చెప్పేందుకు గర్వపడుతున్నా. కార్పొరేషన్, మున్సిపాలిటీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు.. ఏవి తీసుకున్నా అసెంబ్లీ ఎన్నికలు అయిపోయిన మూడేళ్ల తర్వాత వాటికి ఎన్నికలు జరిగితే మన పార్టీ క్లీన్‌స్వీప్ చేయగలిగింది. ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేశాం.

# స్పందించిన అధికారులు లీకులకు మరమ్మత్తులు




**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** చీడికాడ లో లీకులమయం స్పందించని యంత్రాంగం అంటూ ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు కులాయిలకు మరమ్మతులు చేపట్టారు. మండల కేంద్రంలో ఫిబ్రవరి 1 శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా విద్యుత్ అలంకరణ చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ అలంకరణకు కర్రలు పాతెందుకు గోతులు తీయడంతో పైపులు రంధ్రాలు పడి నీరు లీకులు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మైనాన్ని బుధవారం అస్త్రం దినపత్రికలో చీడికాడలో లీకుల మయం స్పందించని యంత్రాంగం అంటూ కథనం ప్రచురితమైన సంగతి విధితమే. దీనిపై స్పందించిన పంచాయితీ విస్తరణ అధికారి కామేశ్వరరావు సిబ్బందికి లీకులు అయ్యే చోట మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ సిబ్బంది కుళాయిలకు మరమ్మత్తులు చేసి లీకులు లేకుండా చేయడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు.



## పలు పంటల విధానంతో అధిక లాభాలు: ఆర్టీవో ప్రకాష్

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** ప్రకృతి వ్యవసాయం ద్వారా పలు పంటల విధానం చేపెడితే రైతుకు అధిక లాభాలు సమకూరుతాయని పకృతి వ్యవసాయం ఆర్టీవో ప్రకాష్ అన్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని చీడిపల్లి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆర్టీవో ప్రకాష్ ప్రకృతి సాగును పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో మాట్లాడి వారికి అవగాహన కల్పిస్తూ. ప్రతి రైతు కూడా రబీ సీజన్లో పప్పు ధాన్యాలు. చిరుధాన్యాలు వేసుకోవాలని సూచించారు. పలు రకాల పంటలు వేయడం వల్ల మిత్ర పురుగులు అభివృద్ధి చెంది శత్రు పురుగులను నాశనం అదే కాకుండా భూసారం పెరిగి పంట దిగుబడిలో కూడా నాణ్యత కనిపిస్తుంది ఒక పంట వేసిన అనంతరం ఆ పంటకు కావలసిన సారం భూమిలో లేకపోతే పంట ఎదుగుదల తగ్గుతుందని, అదే పలు రకాల పంటలు వేయడం వల్ల ఒక పంటకు కావలసిన సారం పుష్కలంగా అదే కాకుండా చిరుధాన్యాల ఆకులు నేలపై పడి సారవంతంగా భూమి మారుతుంది ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపి, పలు రకాల పంటలు వేసే విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హేమ సుందర్ , ఎస్ఆర్పి దేముళ్ళు, ఎన్ ఎఫ్ ఎ నాగమణి ,ఎం టి నాయుడు బాబు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటల కేసులను తక్షణమే ఎత్తివేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 5:** ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నేతల మరియు ప్రజా సంఘాల నాయకులపై ప్రభుత్వాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలి అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వం ను కోరుతున్నట్లు తెలిపారు. ముఖ్యముగా కరీంనగర్ జిల్లా కేంద్రలోని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లపూర్ గ్రామ ప్రజలు 2019 సంవత్సరంలో అందరు కలిసి నీటి పారుదల లేని మా గ్రామం లోని మా చెరువులను నింపాలని రైతులు వేసిన పంటలు ప్రతి సంవత్సరం నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు పెట్టిన పెట్టుబడి రాలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉంటే గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామంనకు తూర్పున అర కిలోమీటరు దూరంలో శ్రీరాం సాగర్ కెనాల్ నీళ్లు పారుతుంటే పడమరన అర కిలోమీటరు దూరంలో గాయిత్రి పంప్ హౌస్ నుండి మధ్య మానేరు నీరు కళ్ల ఎదుటే వెళ్తుంటే గత కెసిఆర్ ప్రభుత్వం పై రైతులందరూ కలసి ధర్నా చేపట్టారు. కానీ కుట్రతో కొంత మంది రైతులైన బత్తుల లక్ష్మీనారాయణ, వెల్మ బాపు రెడ్డి, మునిగాల రాజేందర్ ల పై కేసులు నమోదు చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.





## ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన హోం మంత్రి

**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** విశాఖపట్నం కేర్ హస్పటల్ లో చికిత్స పొందుతున్న హెటిరో ప్రమాద క్షతగాత్రులను హెూం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించి క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూహెటిరో పరిశ్రమలో సోడియం హైపో క్లోరైడ్ గ్యాస్ లీకైన ఘటనలో 12 మంది అస్వస్థతకు గురయ్యారనీ,వీరిలో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన విశాఖలోని కేర్ ఆసుపత్రికి తరలించారన్నారు.వీరి ఆరోగ్యం నిలకడగా ఉందనీ,బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చికిత్స అందించాలని వైద్యులకు సూచించడం జరిగిందన్నారు.పరిశ్రమలలో భద్రత, పొల్యూషన్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,భద్రత విషయంలో హెటిరో పరిశ్రమలో సమావేశం నిర్వహిల్సి ఉందనీ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన సమావేశం నిర్వహించలేకపోయామన్నారు.త్వరలో పరిశ్రమలో సమావేశం నిర్వహిస్తామనీ,పరిశ్రమల్లో భద్రత పై హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తామని,ప్రమాదం జరిగిన తరువాత సహాయక చర్యలు వెంటనే చేపట్టే విధంగా పరిశ్రమలు సిద్ధంగా ఉండాలనీ సూచించినట్లు తెలిపారు,కె జి హెచ్ ఘటన లో రౌడీ షీటర్ ను అరెస్టు చేసామని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని,కె జి హెచ్ ను త్వరలో సందర్శించి భద్రత పై సమీక్షిస్తామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మరింత నిఘా పెంచేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేశించామనీ,రౌడీ షీటర్ లు కదలికలపై దృష్టి పెట్టామనీ,గంజాయి పై ఉక్కు పదం మోపుతున్నామనీ,డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామనీ,గంజాయి తీసుకున్న, సరఫరా చేస్తున్న కఠిన చర్యలు తీసుకుంటున్నామనీ ఆమె హెచ్చరించారు.

## ఆసుపత్రి కార్మికులుకు కార్మిక చట్టాలు అములు చేయాలి

### కాంట్రాక్టర్లు బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి

### భవిష్యత్తు కార్యాచరణ కు ప్రభుత్వం బాధ్యత వహించాలి



**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** ప్రభుత్వం జీవో ప్రకారం జిల్లా, ఏరియా, సామాజిక ఆసుపత్రి లో పనిచేస్తున్న పారిశుధ్యం,భద్రతా విభాగం , చేదపురుగులు నివారణ లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం, కార్మిక చట్టాలు అములు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. కార్మికులు ,కనీస వేతనం, కార్మిక చట్టాలు అములు చేయాలనీ, కార్మికులు ఈఎస్ఐ, పీఎఫ్ సొమ్ము కాజేసి, నెలలు తరబడి జీతాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ప్రజా వాణి లో పిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాలు తో బుధవారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి లో డి సి హెచ్ అధికారి శ్రీనివాస్ సంబందించిన కాంట్రాక్టర్లు తో చర్చలు నిర్వహించగాచర్చలుకు సంబందించిన కాంట్రాక్టర్లు అహంకారంతోరాకుండా జిల్లా కలెక్టర్, డి సీ హెచ్ మాట లెక్క చెయ్యకపోవడందారుణమన్నారు. ఇదే విషయమై ఇప్పటికే అనేకసార్లు, జాయింట్ లేబర్ కమిషనర్, (జె సి ఎల్ ) జిల్లా కార్మిక శాఖ అధికారి(డీసీఎల్ )కార్యాలయంవద్దజరిగిన చర్చలు కూడా కాంట్రాక్టర్లు యిదే తీరుగా నిరక్ష్యం వ్యవరించారని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు మాట లేక్క చేయక పోవడం చుస్తే ఏ స్థాయిలో కాంట్రాక్టర్లు ఉన్నారో అర్థం అవుతుందన్నారు. ఇప్పటి కైన జిల్లా కలెక్టర్ స్పందించి సంబందించిన కనీస వేతనం కార్మిక చట్టాలు అమలు చేయలేని కాంట్రాక్టర్లను తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టి వారి డిపాజిట్ల నిలుపుదల చేయాలనీ,కార్మికులు బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని కార్మికులు భవిష్యత్ పోరాటలకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, ఎస్ సంతోష్, పోలరావు, నూకరాజు, నక్కా కావమ్మ,నాగరత్నం,సత్యవతి, వరప్రసాద్, అడవి రాజు, అనిల్ కుమార్, వెంకటలక్ష్మి, వినోద్ కుమార్, రామకృష్ణ, తో పాటు జిల్లాల వివిధ హాస్పిటల్ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల అక్రమ అరెస్ట్

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,05):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తాజా మాజీ సర్పంచ్ లు ఐదు సంవత్సరాలు కష్ట నష్టాలు ఓర్చుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకొనిగత 8 నెలలుగా అనేక రకాల ఉద్యమాలు చేస్తున్నం బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇలా ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుంది మా బిల్లులు ఇవ్వాలని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా మేము శాంతియుతంగా ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తున్నారు అయ్యా ముఖ్యమంత్రి, హెూమ్ మినిస్టర్, మా బిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆశిస్తున్నాము తాజా మాజీ సర్పంచులు బోయినిపల్లి మండలం అక్కనపెల్లి కర్ణాకర్, గుంటి శంకర్, చిందం రమేష్, బూర్గుల నందయ్య, మాట్లాడారు.




## ప్రజా పోరాటల కేసులను తక్షణమే ఎత్తివేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 5:** ప్రజా సమస్యల పై నిరంతరం ప్రజల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నేతల మరియు ప్రజా సంఘాల నాయకులపై ప్రభుత్వాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలి అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వం ను కోరుతున్నట్లు తెలిపారు. ముఖ్యముగా కరీంనగర్ జిల్లా కేంద్రలోని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లపూర్ గ్రామ ప్రజలు 2019 సంవత్సరంలో అందరు కలిసి నీటి పారుదల లేని మా గ్రామం లోని మా చెరువులను నింపాలని రైతులు వేసిన పంటలు ప్రతి సంవత్సరం నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు పెట్టిన పెట్టుబడి రాలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉంటే గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామంనకు తూర్పున అర కిలోమీటరు దూరంలో శ్రీరాం సాగర్ కెనాల్ నీళ్లు పారుతుంటే పడమరన అర కిలోమీటరు దూరంలో గాయిత్రి పంప్ హౌస్ నుండి మధ్య మానేరు నీరు కళ్ల ఎదుటే వెళ్తుంటే గత కెసిఆర్ ప్రభుత్వం పై రైతులందరూ కలసి ధర్నా చేపట్టారు. కానీ కుట్రతో కొంత మంది రైతులైన బత్తుల లక్ష్మీనారాయణ, వెల్మ బాపు రెడ్డి, మునిగాల రాజేందర్ ల పై కేసులు నమోదు చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఢిల్లీలో ఘనంగా బైబిల్ ఇనిస్ట్యూట్ , ప్లాటినం జూబ్లీ వేడుకలు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేశ రాజధానిలోని మొట్టమొదటి క్రైస్తవ సంస్థలలో ప్రాధాన్యత కలిగిన ఢిల్లీ బైబిల్ ఇన్స్టిట్యూట్, ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిస్సి మినిస్ట్రీస్ అధినేత, రెవరెండ్, బిషప్ టైటస్ గొర్లె తెలిపారు. ఆయన స్థానిక విలేఖరులతో బుధవారం ఢిల్లీ నుంచి ఫోన్ లో మాట్లాడారు. ( డి బి ఐ)1954 సంవత్సరంలో సెంట్రల్ న్యూఢిల్లీలో ఈ సంస్థ ప్రారంభమై 70 సంవత్సరాల చరిత్రను పురస్కరించుకొని ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు బైబిల్ భవన్ లో ఘనంగా జరుగుతున్న ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆంధ్ర ప్రదేశ్ నుంచి కొంతమంది దైవజనులను న్యూఢిల్లీ ఆహ్వానించడం జరిగిందన్నారు . వీరిలో ముఖ్యంగా నిస్సి మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్. బిషప్ టైటస్ గొర్లె (కాశీపురం) అనకాపల్లి జిల్లా దైవజనులు పాల్గొనడం, ఐజాక్ షా ఢిల్లీ బైబిల్ ఇన్స్టిట్యూట్ జాతీయ డైరెక్టర్, ప్రెసిడెంట్ ను బైబిల్ భవన్ కలిసి అభినందించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ప్రపంచంలో ఉన్న గొప్ప దైవజనులు సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్నారని, ఇటువంటి గొప్ప అవకాశం దక్కడం పట టైటస్ గొర్లె హర్షం వ్యక్తం చేశారు.

# భూదాత కుటుంబాలు రోడ్డు దిగ్బంధం చేసి నిరసన !!

**భూదాత కుటుంబాలకు ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలి**

**భూదాతల పట్ల చీమకుట్టినట్టు లేని జిల్లా అధికారులు**

**గిరిజనులు అంటే ఇంత చులకనా: పాచి పెంట శాంతకుమారి**





**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలలం లోని ఏకలవ్య పాఠశాల రోడ్డు బయట పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన భూదాతలు తమ కుటుంబాలతో న్యాయం కోసం 13వ రోజు రోడ్డు దిగ్బంధం చేసి నిరసన నిరాహార దీక్ష వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్షకు కాంగ్రెస్ ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచి పెంట శాంతకుమారి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు ఇదే మార్గంలో కూటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల గిరిజన నాయకులు జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ప్రొజెక్టర్ అధికారి వారు ఇతర ఉన్నతాధికారులు రాకపోక సాగిస్తున్నారు కానీ భూదాతలపట్ల అసలు చీమకుట్టినట్టు లేదని, ఇంత దారుణం ఎక్కడా లేదన్నారు. గిరిజనులు అంటే చాలా చులకన అన్ని అధికారులకు కాంగ్రెస్ పార్టీ నుండి ప్రశ్నిస్తున్నామన్నారు. తరతరాలుగా ఈ భూమిలో బంగారం వజ్రం పండేటట్టు భూమి పాఠశాల నిర్మాణానికి గోల్లూరి డో%శీ%బు గొల్లూరి రామచంద్ర గొల్లూరి భగవాన్ గొల్లూరి రాజు నాలుగు కుటుంబాలు సుమారు పది ఎకరాల భూమి ధారధత్వము చేస్తే అప్పటి అధికారులు పాఠశాలలో శాశ్వతమైన ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ ఎటువంటి ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం చాలా దుర్మార్గము తక్షణమే నాలుగు కుటుంబాలకు పాఠశాల భూదాత కుటుంబాలకు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నుండి కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారికి ప్రజాప్రతినిధులకు భూదాత కుటుంబాల తరఫున న్యాయం చేయాలని లేనిపక్షంలో ప్రజా సంఘాలతో అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఆందోళన భారీ ఎత్తున ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికారులకు డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోనా బరికి పోతురాజు ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాచి పెంట చిన్నస్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోర్ర పరశురాం మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్ర మితుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బురిడీ దుక్కు చిట్టం నాయక్ బాల భదర్ గొల్లూరి దయనిది గొల్లూరి ముకుంద నాయుడు గొల్లూరి మదన్ రావు వైసిపి నాయకులు మాజీ ఎంపీటీసీ తాంగుల రామదాసు పీష కమిటీ అధ్యక్షులు గొల్లూరి ధనుర్జాయ్ భూ దాతలు కుటుంబాలు పాల్గొన్నారు.



## మత్స్య గుండం జాతర కుజిల్లా అధికారులకు ఆహ్వానం

**హుకుంపేట అస్త్రం ప్రతినిధి :** హుకుంపేట మండలం, మఠం పంచాయతీ లోని మత్స్య గుండం శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి జాతర నిర్వహణ కొరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , జాయింట్ కలెక్టర్ ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ , సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ ను వారి కార్యాలయాల వద్ద మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందనీ ఉత్సవ కమిటీ చైర్మన్ మఠం శాంత కుమారి తెలిపారు,ఈ నెల 25,26,27 తేదీల్లో మూడు రోజుల పాటు అతి వైభవం గా మహా శివరాత్రి జాతర నిర్వహించడం జరుగుతుందనీ పేర్కొన్నారు, ఉత్సవాల నిర్వహణ కొరకు అన్ని శాఖలా అధికారులకు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందిస్తున్నామన్నారు, ప్రతి యేటా జరిగే ఈ జాతర లో మూడు రోజుల పాటు సుమారు మూడు లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునీ, మొక్కలు చెల్లించి జాగరణ చేస్తారన్నారు, కోరిన కోర్కెలు తీర్చే స్వయంభూ గా మత్స్య లింగేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారన్నారు, ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు తమర్భ అప్పారావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు,ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, కార్యదర్శులు మఠం సింహ చలం నాయుడు, అంగనైనీ ఆనంద్, సభ్యులు హరినాథ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఐదు లక్షల. (5,00,000)ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,05):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామము లో ఆకుల రాజయ్య, మనవరాలు ఆరోగ్య రీత్యా. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం 5,00,000 అవుతాయి అని చెప్పిన వైద్యులు. అదే విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల నర్సింగం, దృష్టి కి తీసుకువచ్చారు వారు ఆకుల రాజయ్య, కుటుంబాన్ని తీసుకొని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం,దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరించగా. ఆకుల రాజయ్య, మన కాంగ్రెస్ పార్టీ లో సీనియర్. నాయకులు ఈలాంటి నాయకులు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ లో ఉంటడం అభినందనీయం అని అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది మీ మనవరాలుకు ఏం జరగదు అని ఓదార్చి వెంటనే మెడిపల్లి సత్యం, నిమ్స్ డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వెంబడే ఆ పాప తండ్రి ఆకుల రవి, కి ఎల్ ఓ సి,అందించడం జరిగింది. అలాగే ముందు ముందు కూడా పాప పరిస్థితి ఎలా ఉందో తెలియజేయగలరు ఏమైనా అవసరం ఉన్న నా వంతుగా సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రవి,కుటుంబం సభ్యులు .ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం, కు మరియు వరాల నర్సింగం,కి ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి...

**సిపిఎం నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి మాలోతుబాలు నాయక్**



**మఠంపల్లి, ఫిబ్రవరి 5(అస్త్రం న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సి పి ఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం రెండు లక్షల రూపాయలరుణాలు అన్నిటిని మాఫీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా.డబ్బులు కేవలం మండలానికి ఒక ఊరికి మాత్రమే ఇచ్చారని మిగిలిన రైతులకు రైతు భరోసానిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, కే వెంకట్ రెడ్డి,పొడిచెట్టి రాము, జాల తిరుపతయ్య,పొదిలి రవి, చల్ల లింగయ్యపాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్

**పేద మధ్యతరగతి రైతుల సంక్షేమానికి పెద్దపీట**

**బిజెపి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురాం**



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 05):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2025 -26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో భాగంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, ప్రవేశపెట్టిన బడ్జెట్ కి ధన్యవాదాలు తెలుపుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,కి ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, అధ్యక్షతన బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ పేదలు, మద్యతరగతి ప్రజలు , రైతుల సంక్షేమాన్ని ద్రుష్టి లో పెట్టుకొని రూపొందించిన అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి మోడీ, నాయకత్వంలో రూపొందించిన డ్రీమ్ బడ్జెట్ ఇది. వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించదానికి, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ బడ్జెట్ కీలక భూమిక పోషిస్తుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ రాజూరి, స్వామికుమార్, రమేశ్, అనిల్ ,సాయికుమార్ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కల్యాణం, మెరుపుల గంగాధర్, సుంకపాక ప్రభు, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బేతపూడి కేజీబీవీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థునులు ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సి హెచ్ భువన మాధురి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యాలయానికి, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థునులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. వార్షికోత్సవ వేడుకలతో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కోలహాలంగా మారింది.



# క్రీడా కారుడుకి ఆర్థిక సహాయం: జిల్లా కలెక్టర్:ఎ, ఎస్, దినేష్ కుమార్

**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** గిరిజన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రన్నింగ్లో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డుంబ్రిగుడ మండలం గేదెల బంద గ్రామానికి చెందిన అథ్లెటికి క్రీడాకారుడు చెట్టి లోహిత్కు కలెక్టర్ కార్యాయంలో బుధవారం ఆర్థిక సహాయంగా అందించారు. లోహిత్ ఈనెల 9 వతేదీన విజయవాడలో జరుగుతున్న జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి వెళుతున్నారు. అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువు కొనసాగిస్తూ ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి పరుగుల పోటీలలో పాల్గొనని 35 బంగారు పతకం సాధించానని లోహిత్ చెప్పారు. క్రీడా కారుడు తండ్రి సంజీవ్ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.





## గేటు ముందు దుకాణం : లోపలికి వెళ్లేందుకు ఏది మార్గం

**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** స్టేడియం గేటు ముందు దుకాణం నిర్వహించడంతో లోపలికి వెళ్లేందుకు మార్గం లేక అనేక ఇబ్బందులు అనకాపల్లి జిల్లా కేంద్రంలోరాజా థియేటర్ ఎన్టీఆర్ స్టేడియం గేట్ రహదారిని కొందరు కూరగాయల దుకాణం యజమానులు ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నారు. స్టేడియం కి వెళ్లే ప్రధాన గేటు ఎప్పుడు మూసి ఉండడంతో కూరగాయల దుకాణ యజమానులు ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నారు. స్టేడియం నిర్వహణ చూసే జీవీఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని. గేటు ఎప్పుడు మూసి ఉండడంతో కొంతమంది యువకులు గంజాయి సేవించడానికి అనుకూలంగా మారిందని. కూరగాయల దుకాణం యజమానులను అక్కడి నుంచి ఖాళీ చేయించి గేటు తెరిస్తే అది వాడుకలోకి వస్తుందని. దానివల్ల స్టేడియంలో చాటు మరుగున సాగే అసాంఘిక కార్యక్రమాలు ఆగుతాయని. గేటుకు అడ్డంగా వ్యాపారం చేస్తున్న కూరగాయల దుకాణం యజమానులు వద్ద నుండి జీవీఎంసీ అధికారులు డబ్బులు వసూలు చేసి వారిని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జీవీఎంసీ కమిషనర్ ను వివరణ కూర ఎందుకు ఫోను చేసినా ఆయన స్పందించకపోవడం గమనార్హం.

ప్రజల అస్త్రం

గురువారం
6 -2-2025



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం

**మఠంపల్లి, ఫిబ్రవరి 5, (అస్త్రం న్యూస్):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి...

## గీత కులాలకు మద్యం షాపులకు 8 వరకు గడువు పెంపు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** కొవ్వూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో చాగల్లు మండలం, తాళ్లపూడి మండలాలకుసంబంధించి రెండు కల్లు గీత కులాల మద్యం షాపులు ప్రభుత్వం మద్యం షాపులను కేటాయించినట్లు ఎక్సైజ్ సీఐ జి. సత్యనారాయణ బుధ వారం తెలియజేశారు. చాగల్లు మండల పరిధిలో 1 షాపు తాళ్లపూడి మండలం పరిధిలో 1 షాపు ఏర్పాటు చేసుకోవడానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, బీసి శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందినవారికి రిజర్వేషన్ గా ప్రభుత్వ జీవోలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్లైన్ ప్రక్రియలో సమర్పించవచ్చని, ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు సమర్పణ ప్రక్రియకు గడువు ఉందన్నారు. 9న వచ్చిన దరఖాస్తుల పరిశీలన చేసి, 10వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకోసం బిసీ శెట్టిబలిజ కుల ధ్రువీకరణ పత్రము, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానికత ధ్రువీకరణ పత్రముతో ఆశావహులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## రోడ్డు భద్రత మహోత్సవాలు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు పట్టణము ఆర్టీసీ డిపో లో రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ చేసినడ్రైవర్ కి వారి కుటుంబ సభ్యులకు కి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ మాట్లాడుతూ యజమాని విధి నిర్వహణకు వచ్చేటప్పుడు ఏ విధమైన ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా మంచి ఆలోచనలతో పంపిస్తే వారు ప్రశాంతంగా తమవిధి నిర్వహణను పూర్తి చేస్తారని అలానే ఆరోగ్యంవిషయంలో పిరియాడికల్ చెకప్ చేయించుకోవాలని ఆరోగ్య విషయంలో తగు శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ప్రతి మనిషి ఓర్పు, సహనంతో మంచి ఆలోచనలతో ఉంటే కుటుంబం, సమాజం అలాగే పని చేసే సంస్థ బాగుంటుందని, మనిషి ప్రశాంతతే అన్ని పనులకు మూలమని మంచిగా విధులు నిరసిస్తే అంతా మంచే జరుగుతుందని వృత్తి దైవమని తెలియజేయడమైనది.కౌన్సిలింగ్ అనంతరం వారిని తమ్ముడి బ్రదర్స్ సౌజన్యంతో చీర, తాంబూలం ఇచ్చి ఆర్టీసీ ఆడపడుచు గా గౌరవించారు.

## సీఆర్ఆర్ (SC సబ్ ప్లాన్ )గ్రాంట్ కింద ఒక కోటి అరవై లక్షలు కేటాయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,05):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని 23 గ్రామాలకు సి ఆర్ ఆర్ గ్రాంట్ (గ్రామీణ రోడ్డు నిర్మాణం )( %ూజ% సబ్ ప్లాన్ ) నిధుల నుండి ఒక కోటి అరవై లక్షలు గ్రామాలలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజి ల నిర్మాణాల కోసం చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కేటాయించినందుకు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మండల ప్రజాల తరుపున, మండల కాంగ్రెస్ నాయకుల తరుపున బోయినిపల్లి మండల అభివృద్ధి కోసం ప్రత్యేకించి నిధులు కేటాయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు..

# ఏపీ ప్రజలకు బడ్జెట్లో మొండిచెయ్యి

## నిరసనగా బడ్జెట్ కాపీలు దగ్ధం




**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొండి చెయ్యి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేస్తు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో బుధవారం దేవరాపల్లిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి బడ్జెట్ కాపీలను దగ్ధం చేసారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి మాట్లాడారు. ఇది పూర్తిగా ధరలు నిరుద్యోగం ఆకలి పెంచిన ప్రవేటి కరణ పెంచే బడ్జెట్ అన్నారు. ప్రత్యేకహెూదా వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన చట్టంలోని హామీలను పక్కన పెట్టిందని తెలిపారు. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదని తెలిపారు. విశాఖ రైల్వే జోన్, ఐఐటి,, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్,గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగ రాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు ఊసే లేదన్నారు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తా వించారని తెలిపారు తప్ప కొత్తగా కేటాయింపు లేవన్నారు. గత బడ్జెట్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలను వెనుక బడిన ప్రాంతాలకుగా గుర్తించిన ప్పటికి ఒక్క పైసా ఇవ్వ లేదన్నారు. ఈబడ్జెట్లో వాటి ఊసు కూడా లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి పులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. దీనిపై అత్యదిక పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీసారని, మన రాష్ట్రంలోని పవన్ కళ్యాణ్ చంద్ర బాబునాయుడు మాత్రం తేలికుట్టిన దొంగలాగ నోరు మెదప లెదన్నారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలను బలి పసువులను చేస్తున్నారని తెలిపారు. ఈ దగాకోరు బడ్జెట్ ను రాష్ట్ర ప్రజలు పూర్తిగా వ్యతి రేకించాలి కోరారు. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు గతేడాది రూ. 8.622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్లో రూ. 3,295 కోట్లు కేటా యించిందని తెలిపారు. అంటే గత ఎడాది కంటే బడ్జెట్ లో రూ. 5,327 కోట్లను తగ్గించిందని తెలిపారు ఆర్భాటంగా ప్రకటించిన రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రవే టీకరణ నిలుపుదల గురించి మాట్లాడక పోవడం మోసం చేయడమేనని తెలిపారు. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన లేదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ను ఈ బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం గాలి కొది లేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ. 5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ. 5,936 కోట్లు కేటాయించిందని తెలిపారు. అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించ లేదన్నారు. 65 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గిందని తెలిపారు. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గ మన్నారు ఏపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు అర్ధం చేసుకోవాలని కోరారు. ప్రశ్నించడానికి పార్టీ పెట్టామని గోప్పలు చేప్పుకుంటున్న పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని తెలిపారు. తెలుగు వారి అత్మగౌరవాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వా నికి తాకట్టు పెట్టె సారని తెలిపారు. వ్యవసాయానికి నిధుల కోరత లేబర్ కోడ్లు అమలు వంటి పనులు చేపట్టిందని తెలిపారు. ఈ బడ్జెట్ తో ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రజలు పూర్తిగా వ్యతిరేఖించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూలగుమ్మి ఎర్రునాయుడు,ఈశ్వరరావు, ఏరుకులమ్మ పార్టీ శ్రేణులు,పాల్గోన్నారు.



## మహిళా సమాఖ్యలో రెండవ విడత ఉల్లాస్ శిక్షణ

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజుజిల్లా కొయ్యూరు మండల మహిళా సమాఖ్యలో గ్రామ స్థాయి నిరక్ష రాస్యుల సభ్యులకు చదువు నేర్పించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ ఎల్ వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన గ్రామ స్థాయిలో నిరక్ష రాస్యత తగ్గించుకునే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిరక్షరాశులను అక్షరాసులుగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. మహిళా సంఘ సభ్యులు పొదుపుల వివరాలు తమ కుటుంబంలో నెలకొనే సమస్యలను ఖర్చులను రాసుకునేందుకు చదువు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారందరూ అక్షరాస్యులుగా మారితే ఆ కుటుంబమే బాగుంటుందని ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ,ఏపీఎం , వైద్యాధికారి సంపత్ కుమార్, సీసీ లు, విఓఏ లు,గ్రామ స్థాయి ఉల్లాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు ముషిడిపల్లిలో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహం,శిఖర ప్రతిష్ట



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో ఈ నెల 7న (రేపు ) శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహం, శిఖర ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి తిరువీధి ఉత్సవం, ఊరేగింపు, గణపతి పూజ, జలాధివాసం, యజ్ఞశాల ప్రవేశం జరుగుతుందన్నారు. 7వ తేదిన శు క్రవారం ఉదయం 11 గంటలకు దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహం మరియు శిఖర ప్రతిష్ట జరుగుతుందన్నారు. అదే రోజు ఉదయం 8 గంటల నుండి హెూమములు, పూజలు, ఆలయ శిఖర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట అనంతరం అమ్మవారి దర్శనం లు, పసుపు కుంకుమలు సమర్పణలు జరుగుతుందన్నారు. అదేవిధంగా కోలాటాలు తప్పుడు గుళ్ళు వాయిద్యాలతో వైభవంగా జరుగుతుందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల అన్న సంతల కార్యక్రమం జరుగుతుందన్నారు.



## మంత్రిని కలిసిన పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** మంత్రి గుమ్మడి సంధ్యారాణిని పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నాయకులు కార్యకర్తలతో కలిసిరంపచోడవరం లో మంత్రి సంధ్యరాణి సమావేశానికి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలోపాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి తోజి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు సినియర్ టిడిపినాయకురాలు. బొర్రా విజయారాణి,చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు.కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు.సీనియర్ టిడిపినాయకులు బేతాళ అప్పన్న. మెడిబోయిన సత్తిబాబు . మాజీ సర్పంచ్ కూనిశెట్టి చంద్రరావు.వాసం రాంబాబు. దొడ్డవరం త్రిమూర్తులు. కేశవ. చింత పల్లి మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి నీ దర్శించుకున్న పాడేరు సబ్ కలెక్టర్

**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంద్ర జిల్లా లో ప్రసిద్ధి చెందిన, ప్రముఖ శైవ క్షేత్రం స్వయంబు మఠం పంచాయతీ లోని మత్స్య గుండం శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని బుధవారం పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మత్స్య గుండం వద్ద మత్స్య దేవతలను చూసి అచ్చర్య చకితులయ్యారు , అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది సబ్ కలెక్టర్ కు శాలువాతో సన్మానించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందించారు,అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు పంచాయతీ అధికారులతో మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు, దేవాలయం దర్శనం క్యూ లైన్ లు, పార్కింగ్ స్థలాలు, రెవిన్యూ,వైద్య, పోలీస్, అగ్నిమాపాక, ఆర్టిసి సిబ్బంది విధుల్లో వుండే స్థలాలను పరిశీలించారు,ఏవైనా సమస్య లు ఉంటే ఉత్సవ కమిటీ సభ్యులు నేరుగా తన వద్దకు సమస్య తీసుకురావచ్చని సూచించారు, ఈ కార్యక్రమం లో హుకుంపేట సిఐ స్వామి నాయుడు, హుకుంపేట ఆర్ఐ సీతమ్మ, ఆలయ కమిటీ సభ్యులు టి అప్పారావు,ఉత్సవ కమిటి అధ్యక్షులు ఏం గోపాల పాత్రుడు, ప్రధాన కార్యదర్శి పి మత్స్య కొండ బాబు, కార్యదర్శి ఏ ఆనంద్,ఏ బాలయ్య,కోశాది కారి సిహెచ్ హరినాథ్,ప్రోటోకాల్ ఇంచార్జి ఏం సింహచలం నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ, వీఆర్ఓ విజయవేణి, సచివాలయం సిబ్బంది సత్యవతి, హరీష్, మోహిని పాల్గొన్నారు.



# కొక్కెరకుంట బీరప్ప గుడిని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 5:** కరీంనగర్ ప్రెస్ భవన్ లో జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య అధ్యక్షతన జరిగిన ఇట్టి పత్రికా సమావేశంలో ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ మాట్లాడుతూ రామడుగు మండలం కొక్కరకుంట గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి దేవాలయము, ముందు ఉన్న బెస్త బోయిలు మరియు గుడికి వేసిన పందిరి ధ్వంసం చేసి ఎంపీ బండి సంజయ్ నిధులతో వేసిన బోరుబావి, మోటర్, పైపులు తీసి కరెంటు వైర్లు మోటారును ముక్కలు ముక్కలుగా చేసిపడేసినారు. బోరు మొత్తం కూల్చినారు. కొక్కరకుంట గ్రామానికి చెందిన భూస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తౌటు లింగారెడ్డి, రాంరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వీరు అందరూ కలిసి కొందరి కిరాయి దుండగులను తీసుకొని వెళ్లి 02-02-2025 ఆదివారం మరియు 3-2-2025 సోమవారం రోజున మా యొక్క కులదైవం శ్రీ బీరప్ప స్వామి గుడిని కూల్చినారు. ఇట్టి విషయం రామడుగు మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కూల గొట్టిన వారిని విడిచిపెట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని న్యాయం కోసం రామడుగు మండలంలోని వెదిర ఎక్స్ రోడ్ లో శాంతియుతంగా నిరసన తెలియజేసినారు. కానీ రామడుగు మండల పోలీస్ యంత్రాంగం శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కూలగొట్టిన వారిని విడిచిపెట్టినారు. న్యాయం కోసం న్యాయ పోరాటానికి సిద్ధమైన మా కురుమ కులస్తులపై కేసులు పెట్టడం జరిగింది. గుడి కూలగొట్టిన వారిని విడిచిపెట్టి శాంతియుతంగా నిరసన చేసిన వారి మీద కేసులు పెట్టినారు. ఇది ఎంతవరకు సమంజసము అని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఊరు పుట్టినప్పటి నుండి ఉన్నటు వంటి శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కులగొట్టడం హేయమైనా చర్య. ఇప్పటి కైనా మండల జిల్లా యంత్రాంగం స్పందించి కురుమ కుల దైవం శ్రీ బీరప్ప స్వామి దేవాలయం గుడిని పునర్నిర్మానం చేపట్టాలని కోరారు. ఇప్పటికి అనేకమార్లు మండల జిల్లా యంత్రాంగం తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్టుంది. కొక్కరకుంట కురుమ కులస్తుల పట్ల అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు, శ్రీ బీరప్ప స్వామి దేవాలయం కూల్చిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. లేనిచో జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేకాకుండా ఏ గుడి నైతే కాళ్లతోటి తన్ని, ఏ గుడినైతే కూలగొట్టి బెస్తబోయిలను కూలగొట్టి ఎంపీ ఫండ్స్ తో వేసినటువంటి బోరు మోటారు ప్రభుత్వపరంగా నిర్మించినటువంటి బోరింగును కోసి మోటారు వైర్లు కట్ చేసి పైపులు కట్ చేసి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినటువంటి ప్రభుత్వ ఉద్యోగి తౌటు లింగారెడ్డి మరియు కూల గొట్టినటు వంటి దుండగులను కఠినంగా శిక్షించాలని వారిని శిక్షించి అరెస్టు చేయని యెడల మాకు న్యాయం చేయని యెడల అన్ని కులాల సహకారం తీసుకొని ఇది కేవలం రెడ్డి సామాజిక వర్గం మొత్తం కాదు కేవలం ఒక్కటే కుటుంబం మాకు అన్యాయం చేస్తా ఉన్నారు మిగతా రెడ్డి వాళ్ళందరూ కూడా కురుమలకే సపోర్ట్ చేస్తా ఉన్నారు. ఈ ఒక్క కుటుంబం మీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య, సహాయ కార్యదర్శి జూలపల్లి రఘునందన్, మేకల నర్సయ్య, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, జిల్లా కురుమ యువత అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, జిల్లా విద్యా కమిటీ అధ్యక్షులు పోలె శ్రీనివాస్, ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు, కురుమ పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య, కురుమ విద్యార్థి సంఘం అధ్యక్షులు సేవల అక్షయ్ కుమార్, విద్యా కమిటీ ప్రధాన కార్యదర్శి దయ్యాల వీరేశం, కర్రె శ్రీనివాస్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కర్రె శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పబ్బుల వీరయ్య, ఎగుర్ల రాంబాబు, దయ్యాల బీరయ్య, మేకల నారాయణ, ఇరుమల్ల మల్లేశం, నాగం మల్లయ్య, ఏముండ కనకయ్య , నాగం బీరయ్య , ఏముండ నర్సయ్య , ఏముండ లచ్చయ్య నాగం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి ,ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టుభద్రుల శాసన మండలి కూటమి అభ్యర్థి పేరుబత్తుల రాజశేఖరం ఘనవిజం సాధించేలా పతి కార్యకర్త పనిచేయాలని ఎన్డీఏ కూటమి కేంద్రంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వంగా ప్రజల నుండి మన్నన పొందుతూ పరిపాలన సాగిస్తున్నాయని కూటమి ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు వరుసగా అమలు చేసుకుంటూ వస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి లోకేష్ పట్టుభద్రులైన నిరుద్యోగులకు యువతకు అనేక పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారని త్వరలో డీఎస్సీ ఉద్యోగులు నియామకాలు పూర్తి చేస్తారని ప్రతి 30 ఓట్లకు ఒక ఇన్చార్జిని నిర్మిస్తామని మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థి కి పడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శాసనసభలు ముప్పిడి వెంకటేశ్వరరావు, నియోజవర్గ అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్ ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ కోట్ని బాలాజీ, దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయి చౌదరి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మట్ట వీరాంజనేయులు జనసేన నాయకులు గాయత్రి వెంకటేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు తప్పని అవస్థలు

## 3 కిలోమీటర్ల డోలి మోతలు

## ఎప్పటికీ మారెనో వీరి జీవితాలు





**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** గిరిజన సంక్షేమానికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో గిరిజన సంక్షేమం కాగడా పెట్టి వెతికిన కనిపించని పరిస్థితుల్లో ఉందంటే ఆశ్చర్యపోక తప్పదు. ఎక్కడో ఏజెన్సీ మారుమూల ప్రాంతాలు అనుకుంటే పొరపాటే అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంధ గ్రామంలో జరుగు పండుగకు హాజరైన ఓ యువకుడు తీవ్రఅస్వస్థకు గురికాగా సకాలంలో ఆసుపత్రికి తరలించలేక డోలిపై మోసుకెళ్లిన ఘటన బుధవారం ఆదివాసి గిరిజనగ్రామంలో విత్తనాల పండగ జరుగుతుంది. ఈ పండకు అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం పెద్దవలస పంచాయతీ పెద్దలంక గ్రామానికి చెందిన మర్రి బాబురావు (28) అత్తవారిది నేరేడు బంధ, అయితే గ్రామంలో పండుగ జరుగుతుందని అత్త వారు కవరు పంపడంతో అత్తవారి గ్రామానికి బాబురావు తన స్నేహితులతో వస్తున్నాడు. పండగ నిమిత్తం జెడ్ జోగంపేట గ్రామం నుండి నేరేడు బంధ గ్రామానికి కాలి నడకన వస్తుండగామార్గం మధ్యలో స్పృహ తప్పి పడిపోయాడు. నేరేడు బంధ గ్రామస్తులు చరణ్. సంజీవ్ అనే యువకులు కొత్తకోట గ్రామానికివెళ్ళి తిరిగి తన స్వగ్రామానికి వస్తున్న మార్గ మధ్యలో మర్రి బాబురావు స్పృహ తప్పి పడిపోయి ఉండడం చూసితమ చుట్టాలైన గ్రామానికి చెందిన కిలో ఈశ్వరరావు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వారు గ్రామం నుండి కొంతమంది మహిళలు. వచ్చి స్పృహ తప్పిపోయిన బాబురావుకు మంచినీళ్లతో మొఖం కడిగి నీళ్లు తాగించడంతో. స్పృహ వచ్చింది. బాబురావు నడవలేకపోవడంతో తన మామ. కుటుంబ సభ్యుల సహాయంతో డోలి కట్టుకొని 2.1/2 కిలోమీటర్లు మోసుకొని వెళ్లారు ఇటువంటి సంఘటనలో వీరికి కొత్తవి కాదు. ప్రభుత్వాల ఎన్ని మారిన నేతలందరూ వస్తున్న వెళ్తున్న తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇటీవల జిల్లా కలెక్టర్ సైతం తమ గ్రామానికి వచ్చి వెళ్లారని తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మద్యం షాప్ దరఖాస్తు గడువు పెంపు..

## ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటరావు

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి నెల్లిమర్ల నియోజకవర్గంలో ఉన్న కల్లుగీత కులస్తులకు కేటాయించిన మద్యం షాప్ దరఖాస్తు నమోదు 2025 ఫిబ్రవరి 8వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు పొడిగించడం జరిగిందని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటరావు బుధవారం ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తిగల కల్లుగీత కులస్తులకు చెందిన అభ్యర్థులు పొడిగింపు సమయాన్ని గమనించి దరఖాస్తులను చెప్పబడిన సమయానికి సమర్పించవలసిందిగా కోరారు. దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వంచే జారీచేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు, 3 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, దరఖాస్తు రుసుము రూ. 2లక్షలు (తిరిగి చెల్లించబడని రుసుము) జత చేయవలసిందిగా సిఐ పేర్కొన్నారు.

# గంజాయి సేవిస్తున్న 5గురు అరెస్ట్..

## 5 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు, 160 గ్రాముల గంజాయి సీజ్..

## ఎస్ఐ ఎ. సన్యాసినాయుడు.



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ ఆదేశాలతో డెంకాడ మండలం బేతనాపల్లి గ్రామ శివార్లలో బుధవారం కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు ఎస్సై ఏ.సన్యాసి నాయుడు, ఎస్బి పోలీసులు, సిబ్బంది రైడ్ చేసి 5గురు వ్యక్తులను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి 5 మొబైల్ ఫోన్లు, 2 మోటారు సైకిళ్లు, 160గ్రాముల గంజాయి సీజ్ చేశామని ఎస్సై తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి 50 వార్షిక మహోత్సవం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు గ్రామంలో ఉన్న మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ 50వ వార్షికోత్సవ ఏర్పాట్లు పూర్తయినట్లు కమిటీ సభ్యులు లక్కోజు వెంకటేశ్వరరావు తెలిపారు. 8వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి కుంభాభిషేకం జరుగుతుందని. ఈకార్యక్రమానికి వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదో తరం మునిమనవడు వీరభద్ర స్వాములు దంపతులు హాజరవుతారని తెలిపారు. కావున యావన్మందిభక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేయాలని ఆలయ కమిటీ పెద్దలు కోరారు.

# పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణం సకాలంలో పూర్తి: డాక్టర్ సి.ఎం. రమేష్



**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** గత డిసెంబర్ లో జరిగిన శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో రూల్ 377 అంశం క్రింద అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్ ను సకాలంలో పూర్తి చేయాలని లోక్ సభలో చర్చించిన అంశంపై స్పందిస్తూ కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, వాటర్వేస్ మంత్రి లేఖ వ్రాశారు. పూడిమడక వద్ద మత్స్య ప్రాజెక్టు సకాలంలో అభివృద్ధి చేస్తే ఆర్థిక అవకాశాలు పెరగడంతోపాటు, ఆహార భద్రత మెరుగుపడి, సామాజిక సాధికారతను పెంపొందించి తీర ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని రమేష్ అన్నారు. సాగర మాల పథకం క్రింద సముద్రతీర ప్రాంత ప్రజల అభివృద్ధికి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ అన్నివిధాల సహయ సహకారాలు అందిస్తుంది అని, అక్కడి ప్రజల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి సర్బానంద సోనొవాల్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్ర మత్స్య శాఖ, అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి సాగరమాల పథకం కింద చేపట్టిన అనకాపల్లి జిల్లాలోని పూడిమడక ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టు కు సాగర్ మాల మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే నలభై కోట్ల రూపాయల ఆర్థిక నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తదుపరి అభ్యర్ధనల వచ్చిన తరువాత అవసరమైన చర్యలను తీసుకుని ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని సముద్ర తీర సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిరంతర మద్దతుకు, విలువైన సూచనలకు ఎంపీ రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.



# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి : ఎస్సై హనుక్

### ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

**పొన్నలూరు : అస్త్రం న్యూస్ :** మండలంలో ఉండే వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ హనుక్ అన్నారు. మండలంలోని బుధవారం నాడు వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగం గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ఇద్దరిని మించి వాహనాలు నడపకూడదని ఆయన వాహనదారులను హెచ్చరించడం జరిగింది అంతేకాకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తి, వెనక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని ఆయన వాహనదారులకు తెలియజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణించడం వల్ల ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆటోలు ట్రాక్టర్లు కూడా మితిమించిన ప్రయాణికులను ఎక్కించరాదని ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అలా పాటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై హనూక్ అన్నారు

# జగన్ రెండో వర్షన్ పేరుతో కలలు

### కార్యకర్తలను నమ్మించేందుకు డ్రామాలు

### మండిపడ్డ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి: వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన రెండో వెర్షన్ 'జగన్ 2. మొదలైందంటూ చేసిన వ్యాఖ్యలపై నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. జగన్ 2 కాస్తా 'పాయింట్ 5'గా మారిపోతుందేమో చూసుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2.అనేది జగన్ చివరి వెర్షన్ కాబోతోందని సోమిరెడ్డి అన్నారు. ఏపీ ప్రజలు ఫ్యాన్ పార్టీ అధినేతను ఇక నమ్మే ప్రసక్తే లేదని ఆయన చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు భరోసా కలిగిందని చెప్పుకొచ్చారు. లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిన జగన్.. వైసీపీ కార్యకర్తల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని చెప్పుకొచ్చారు.కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరని, టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేశ్ కొత్తకొత్త ఆలోచనలు చేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన పార్టీ కార్యకర్తలను వదిలేసి ప్యాలెస్‌లు కట్టించుకుంటూ సమయం గడుపుతున్నారని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. నలుగురు ఉండే కుటుంబానికి లక్షల చదరపు అడుగుల ప్యాలెస్‌లు ఎందుకంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న జగన్ రెడ్డి.. కూటమి నేతల సంగతి చూస్తానంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. 16 నెలలు జైల్లో తోడున్న ఏ-2 విజయసాయిరెడ్డే జగన్‌ను వదిలేసిన తర్వాత ఇక ఆయన్ను నమ్మేదెవరంటూ చురకలు అంటించారు.వైసీపీ కార్యక్రమాలకు కార్యకర్తలు రాకపోవడంతో ఆ పార్టీ అధినేత జగన్ కొత్త డ్రామాలు మొదలుపెట్టారని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. ఐదేళ్లుగా కార్యకర్తల గొంతు కోశానని ఆయనే స్వయంగా ఒప్పుకున్నారని, ఇప్పుడు మళ్లీ కార్యకర్తల జపం మె?దలుపెట్టారని మండిపడ్డారు. జగన్ టూరిస్ట్ పాత్ర పోషిస్తూ పార్టీ శ్రేణులకు నాలుగు మాటలు చెప్పి వెళ్లిపోతున్నారని రవినాయుడు చెప్పుకొచ్చారు. ఏపీవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు టీడీపీకే వరించాయని, ఇక వైసీపీ పనైపోయిందనే ఎద్దేవా చేశారు. జగన్ గుండెకాయ, తలకాయ, కుడి భుజం, ఎడమ భుజం అందరూ వైసీపీకి రాజీనామాలు చేశారని చెప్పారు. తనను నమ్మాలంటూ ఇప్పుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. నమ్మిన వారి గొంతు కోసిన జగన్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎన్ని పాయింట్లు పెట్టుకున్నా జగన్ పక్కన నిలబడే వారు లేరని చెప్పుకొచ్చారు. ఇప్పుడైనా మానవత్వంతో జగన్ ఆలోచన చేస్తే ఆయనకే మంచిదని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు.

# వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

### ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు

### పోలీసు అధికారులపైన కేసు ఫైల్

అమరావతి:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్దాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియాకు తెలిపారు దస్తగిరి.

# భీమిలిలో వైసీపీకి ఎదురు దెబ్బ

## గంటా సమక్షంలో టీడీపీలో చేరిన శ్రీకాంత్ రాజు



**విశాఖపట్నం, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** భీమిలి నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపురం మండలం రామవరం పంచాయతీకి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు, భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకరపూడి వరహాలరాజు, ఆయన కుమారుడు, వైసీపీ పాడేరు ఎన్నికల ఇంచార్జ్ శ్రీకాంత్ రాజు తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం శొంట్యాంలో జరిగిన సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ 2014-19 మధ్యలో మంత్రిగా గంటా శ్రీనివాసరావు పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే 2024 లో ప్రజలు ఆయనకు 92 వేలకు పైగా భారీ మెజారిటీ ఇచ్చారని చెప్పారు. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరామన్నారు. గంటా ఏ బాధ్యతలు అప్పజెప్పినా వాటిని నిర్వర్తించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. కణమాం ఎంపీటీసీ గొలగాని కృష్ణ, మాజీ సర్పంచ్ సీతారామరాజు, శొంట్యాం సొసైటీ మాజీ డైరెక్టర్ ఎం.సత్తిబాబు సహా 200 మంది గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, టీడీపీ నాయకులు డి.ఎ.ఎన్.రాజు, తాత్రాజు అప్పారావు, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, అప్పలరాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల బిసి నాయకుల హర్షం

## టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని కాంగ్రెస్ పార్టీ బిసి నేతల సంబరాలు

**అస్త్రం న్యూస్, ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 5:**బీసీ గణాంకాల ప్రకారంగా బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించడం పట్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం గౌస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి లు, బిసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.బీసీలకు సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్స్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బిసి నేతలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం పట్ల ఆమే హర్షం వ్యక్తం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీజీ ప్రకటించిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఓసి మైనార్టీల జనాభా ఎంతమంది ఉన్నారని సర్వే చేయించడం జరిగిందని, బీసీలకు ఎక్కువ సీట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఏదైతే వాగ్దానం చేసిందో వాగ్దానం ప్రకారంగా రాష్ట్రంలో 56.33 జనాభా ఉన్నట్లు తేలిందన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి బిసి కుల గణన చేసి రిజర్వేషన్లు ఎత్తివేస్తాడనే ప్రతిపక్షాల అనుమానాలను దమ్మున్న సి ఎం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి పటాపంచలు చేశారన్నారు. దమ్ముంటే మీరు కూడా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి



అసెంబ్లీ సమావేశాల్లో అంటే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటి రామారావు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాం కాని బీసి లకు మద్దతు ఇవ్వటం లేదని వాకౌటు చేసి బయటకు వెళ్లపోయారని దీంతో బీసీల పట్ల బిఆర్ఎస్ వైఖరి నిజాయితీ నిబద్ధత తేలిపోయిందన్నారు..ఈ విషయంలో బిజెపి పార్టీ వాళ్లు కూడా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారని బీసీల పట్ల బిజెపి వైఖరి ఏందో తేల్చాలని ఆయన సవాల్ చేశారు.భారత ప్రధాని మోడీకి రాష్ట్ర బిజెపి నాయకులు చెప్పి దేశవ్యాప్తంగా కుల గణన చేసి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని బీసీ జనాభా లెక్కలు తేల్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించినట్టే బీసీ గణంకాలు తీసి బీసీ జనాభా 56 % ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి, బీఆర్ఎస్ వివిధ పార్టీలు కూడా బిసిలకు 42% రిజర్వేషన్ల అనుగుణంగా ప్రకటనలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కంచర్ల రాజు,మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆకుల లత, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, రఫిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ముదిరాజ్ , గంట బుచ్చా గౌడు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ ,బుచ్చి లింగ్ సంతోష్ గౌడ్,గుర్రపు రాములు, ఇమాన్ బాయ్, గంట వెంకటేష్ గౌడ్, గంట అంజాగౌడ్, పందిర్ల సుధాకర్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, ఉల్లి ఎల్లం యాదవ్, మిరియాల్ కర్ రాజేష్,శివరాత్రి అనిల్ గండికోట రవి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే రూ. 10 కోట్లు ఇస్తా : నారా లోకేశ్

అమరావతి:ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో ఒక్క క్లిక్ తో 161 సేవల్ని అందిందే విధంగా మెటాతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో వీటిని 500 సేవలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాట్సాప్ సేవల పేరుతో కస్టమర్ల డేటా చౌర్యానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని విపక్ష వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో స్పందించారు. వాట్సాప్ లో పౌర సేవల్ని అందుబాటులోకి తెస్తే డేటా చౌర్యం పేరుతో వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మాట్లాడారు. ఎక్కడైనా డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే 10 కోట్లు కానుకగా ఇస్తానని లోకేష్ ప్రకటించారు. అంతే కాదు ఈ మొత్తం ప్రభుత్వం నుంచి కాకుండా తన సొంత డబ్బులు చెక్ రూపంలో ఇస్తానని సవాల్ చేశారు. వాట్సాప్ ద్వారా డేటా చౌర్యం జరుగుతోందన్న ఆరోపణలు నిరూపించాలని వైసీపీ నేతలకు ఆయన ఛాలెంజ్ చేశారు. పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! వాట్సాప్ గవర్నెన్స్‌పై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌర సేవల్ని అన్ని ప్లాట్ పామ్స్ పై తీసుకురావాలని ఆయన సూచించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వైష్ణవ్ సూచన మేరకు త్వరలో డిజీ లాకర్‌లో అన్ని సర్టిఫికెట్లు దాచుకునేలా మరో ఒప్పందం చేసుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో చాలా ప్రభుత్వాలు వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించడంపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు గతంలో విపక్ష నేతగా ఉండగా చంద్రబాబును చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టిన వాళ్లు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా తాను తప్పు చేస్తే ఊరుకుంటారా అని లోకేష్ ప్రశ్నించారు.

ప్రజల అస్త్రం

గురువారం
6-2-2025

# అసలు మీ ప్రాబ్లం ఏంటి.. విలేకరిపై ఫైర్ అయిన పూజా హెగ్డే!



విలేకరిపై హీరోయిన్ పూజా హెగ్డే ఫైర్ అయింది. అసలు నీ ప్రాబ్లం ఏంటి బాస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కూల్‌గా ఉండే పూజా ఇంతలా ఫైర్ అవ్వడానికి గల కారణం..విలేకరి ఓ ప్రశ్నను పదే పదే అడగడమే. ఎన్నిసార్లు సమాధానం చెప్పినా.. మళ్లీ అదే ప్రశ్న అడగడంతో పూజా ఫైర్ అయింది. ఇంతకీ విలేకరి అడిగిన ప్రశ్న ఏంటి?

అదృష్టం అనుకుంటే అనుకోండి

వరుస అపజయాలతో సతమతమవుతున్న పూజా హెగ్డేకి 'దేవా' (%ణవఋ%)మూవీ మంచి ఉపశమనం ఇచ్చింది. షాహిద్ కపూర్ హీరోగా నటించిన ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి టాక్ సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో షాహిద్‌తో కలిసి పూజా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. పూజా సమాధానం చెప్పిన తర్వాత కూడా సదరు విలేకరి 'మీరు సినిమాలు ఎలా ఎంచుకుంటారు? స్టార్ హీరోల చిత్రాలైతేనే చేస్తారా?'అని మళ్లీ అడిగాడు. ఇలా స్టార్ హీరోలపైనే వరుస ప్రశ్నలు వేయడంతో పూజా హెగ్డే సహనాన్ని కోల్పోయింది. 'అసలు మీ సమస్య ఏంటి? ఏం సమాధానం కావాలి' అంటూ ఫైర్ అయింది. దీంతో షాహిద్ వెంటనే కలగజేసుకొని మ్యాటర్‌ని డైవర్ట్ చేశాడు.'నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అనుకుంటా.

# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది : మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





# 'పద్మావత్' ఆఫర్‌ను తిరస్కరించా!

తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటుంది అగ్ర కథానాయిక కంగనారనౌత్. తాజాగా ఆమె ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన పేరు ప్రస్తావించకుండానే విమర్శలను ఎక్కుపెట్టింది. 'పద్మావత్' చిత్రంలో ఆయన ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పింది.పెద్ద దర్శకుల సినిమాల్లో నాయికల పాత్రలకు ఏమాత్రం ప్రాధాన్యత ఉండదని, వారికి ఓ పావుగంట మాత్రమే స్క్రీన్ టైమ్ కేటాయిస్తారని, వారి పాత్రల్ని తక్కువ చేసి చూపిస్తారని చెప్పుకొచ్చింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "పద్మావత్'లో అవకాశం వచ్చినప్పుడు స్క్రిప్ట్ మొత్తం ఇవ్వమని దర్శకుడిని అడిగా. అందుకు ఆయన నిరాకరించాడు.సినిమాలో నా పాత్ర ఏంటని అడిగితే 'అద్దం ముందు ముస్తాబవుతున్న కథానాయికను చూసి హీరో ప్రేమలో పడతాడు' అంటూ ఒక్క లైన్‌లో కథ చెప్పాడు. ఆ సినిమా చూసినప్పుడు కూడా హీరోయిన్ సినిమా మొత్తం అద్దం ముందే కూర్చొని కనిపిస్తుంది. దాంతో ఆయన చెప్పిన మాటలు నిజమే అనిపించాయి. హీరోయిన్ల విషయంలో దర్శకుల ఆలోచనా విధానం ఇలా ఉంటే ఏ దర్శకుడితో పనియాలి' అంటూ కంగనా రనౌత్ ప్రశ్నించింది.

# తొలి లిప్‌లాక్.ఆ హీరోయిన్ నేర్పిందన్న హీరో



ఒకప్పుడు అత్యంత అరుదుగా మాత్రమే కనిపించే పెదాలతో పెదాలను కలిపే లిప్‌లాక్ సన్నివేశాలు ఇప్పుడు బాలీవుడ్ సినిమాల్లో సర్వసాధారణంగా మారిపోయాయి. వయసులకు అతీతంగా నటీనటులు ముద్దాడేసుకుంటున్నారు. బాలీవుడ్ చిత్రాల్లో నటనకు సై అనడం అంటే లిప్‌లాక్‌కు కూడా సై అన్నట్టే అన్నంతగా పరిస్థితి మారిపోయింది. ఈ నేపథ్యంలో ఓ కిస్సింగ్ సీన్‌లో నటించలేక తాను ఇబ్బంది పడ్డానని హీరో ప్రతీక్ గాంధీ చెప్పడం విశేషం.బాలీవుడ్ రొమాంటిక్ కామెడీ సినిమా దో ఔర్ దో ప్యార్‌లో ప్రతీక్ గాంధీ బాలీవుడ్ స్టార్ యాక్ట్రెస్ విద్యాబాలన్‌తో కలిసి లిప్‌లాక్ సన్నివేశం ఉంది. ప్రతీక్ గాంధీ కన్నా నటనతో పాటు వయసులోనూ పెద్దదైన విద్యాబాలన్... లిప్‌లాక్స్‌లోనూ సీనియరే. ఇప్పటికే చాలా సినిమాల్లో తెరపై సహనటులకు ముద్దులు గుప్పించి పండించిన విషయం తెలిసిందే. స్కామ్ 1992: ది హర్షద్ మెహతా స్టోరీలో తన అద్భుతమైన నటనకు పేరుగాంచిన ప్రతీక్ గాంధీ ఇటీవల లెహ్రెన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు. సినిమాలోని తన లిప్‌లాక్ సన్నివేశం గురించి ఓపెనయ్యాడు. విద్య తన మొట్టమొదటి ఆన్%-%స్క్రీన్ ముద్దును తెరపై పండించేందుకు ఎలా కారణమైందో అతను వెల్లడించాడు. శక్తివంతమైన నటనతో పాప్యులారిటీ సంపాదించుకున్న ప్రతీక్ తాను ఇంతకు ముందు ఎప్పుడూ ముద్దు సన్నివేశంలో నటించలేదని అందువల్లే తొలిముద్దు సమయంలో ఇబ్బంది పడ్డానని అంగీకరించాడు, తనకు ఎంతో అసౌకర్యాన్ని కలిగించిన ఆ పరిస్థితిని సులభంగా విశ్వాసంతో హ్యాండిల్ చేసేందుకు విద్యాబాలన్ తనకి బాగా హెల్ప్ చేసిందని చెప్పాడు.



# పరుగులు పెడుతోన్న పరమ్ సుందరి

'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. 'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలో తుషార్ జలోటా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ కేరళలో శరవేగంగా జరుగుతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి ఓ ఫొటోను పంచుకుంది జాన్వీ. దిల్లీకి చెందిన అబ్బాయి, కేరళ అమ్మాయికి మధ్య చిగురించిన ప్రేమకథ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో తొలిసారి కలిసి నటిస్తోన్న సిద్ధార్థ్, జాన్వీల జోడీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు, త్వరలో టీజర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దినేశ్ విజన్ నిర్మిస్తున్న ఈ సినిమా జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పిల్లాడి ప్రవర్తనతో షాక్‌లో టాలీవుడ్ హీరోయిన్..

## ఎస్పీ చరణ్ రియాక్షన్ చూశారా?

హీరోయిన్ కాయదు లోహర్‌కు వింత అనుభవం ఎదురైంది. డ్రాగన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె తమిళ సరిగమప లిటిల్ ఛాంప్స్ సీజన్ 4కు హాజరైంది. అక్కడ పాటలు పాడే ఓ బుడ్డోడు హీరోయిన్‌ను హత్తుకుని ముద్దుల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో హీరోయిన్ పెదాలపైనా ముద్దు పెట్టేందుకు ప్రయత్నించగా ఆమె తల పక్కకు తిప్పుకుంది. ఇది చూసిన జడ్జి ఎస్పీ చరణ్ ఏమీ చేయలేక చిరునవ్వు చిందించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షో టీఆర్పీ కోసం పిల్లలతో ఇలాంటి పనులు చేయించడం దారుణమని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరేమో సోషల్ మీడియా వల్ల పిల్లలు చెడిపోతున్నారనడానికి ఇదే సాక్ష్యమంటున్నారు. తల్లిదండ్రులైనా పిల్లలు ఎలా నడుచుకోవాలనేది నేర్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పనులు చేసినప్పుడు నవ్వడానికి బదులు లాగి పెట్టి ఒక్కటిస్తే వారే దారికొస్తారని సలహా ఇస్తున్నారు.

### తెలుగులోనూ యాక్ట్ చేసిన హీరోయిన్

తమిళంలో ప్రసారమవుతున్న సరిగమప లిటిల్ ఛాంప్స్ నాలుగో సీజన్‌కు సింగర్ శ్వేతా మోహన్‌తో పాటు, దివంగత గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ కాయడు లోహర్ విషయానికి వస్తే.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఈ బ్యూటీ ముగిల్‌పేటె అనే కన్నడ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. పతనోపాతం నూట్టండుతో మలయాళంలో ప్రవేశించింది. అదే ఏడాది శ్రీవిష్ణు హీరోగా నటించిన అల్లూరి (2022) సినిమాతో తెలుగువారిని పలకరించింది. ప్రస్తుతం డ్రాగన్ సినిమా చేస్తోంది. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదల కానుంది.

